తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
2 ఏప్రిల్ 2025
సంపుటి : 275
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

- బీఏసీ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్
- ఎంపిలకు విప్ జారీ చేసిన బీజేపీ

**న్యూఢిల్లీ ఏప్రిల్ 2 తరంగాలు**

నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బీఏసీ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు బుధవారం నాడు పార్లమెంటు– ముందుకు రాబోతున్న తరుణంలో.. బిజెపి తన ఎంపిలకు విప్ జారీచేసింది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే -మిగతా 2 లో




## హామీల అమలులో రేవంత్ విఫలం

- ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, ఏప్రిల్ 2 తరంగాలు**

రైతు భరోసా అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మాటను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు–గా మారిందని -మిగతా 2 లో



## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

- నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 తరంగాలు**

2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. -మిగతా 2 లో




## హెచ్‌సీయూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

### మంత్రులతో సీఎం రేవంత్ సమీక్ష

- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 2 తరంగాలు**

హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. -మిగతా 2 లో



## విదేశీ యువతిపై అత్యాచారం

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 2 తరంగాలు**

రాష్ట్రంలో అత్యాచారాలు బాగాపెరిగిపోతున్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కార్‌లో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. -మిగతా 2 లో

## విధ్వంసం మీ ఏకైక నినాదం!

### రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం



- పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్ 2 తరంగాలు**

అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన -మిగతా 2 లో



## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేష్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్ ఏప్రిల్ 2 తరంగాలు**

హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని -మిగతా 2 లో

## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

### ప్రధాని మోడీతో భేటీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 తరంగాలు**

చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, -మిగతా 2 లో

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం



- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్ 2 తరంగాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# విధ్వంసం మీ ఏకైక నినాదం!

(మొదటి తరువాయి)

అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

(మొదటి తరువాయి)

తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హెూం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహెూం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## విదేశీ యువతిపై అత్యాచారం



(మొదటి తరువాయి)

సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆ జర్మనీ యువతి పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్టు ఆమె కంప్లైంట్లో వివరించింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు.

## హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

(మొదటి తరువాయి)

అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిద్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

(మొదటి తరువాయి)

ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

(మొదటి తరువాయి)

ఉభయ సభల ఆమోదం లభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉంది. పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈనెల 2న లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారంనాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. వక్ఫ్ సవరణ బిల్లు-2024ను బుధవారంనాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటున్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

## హామీల అమలులో రేవంత్ విఫలం

(మొదటి తరువాయి)

ఆయన ధ్వజమెత్తారు. జనవరి 26న రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులను మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ హామీ ఇంకా నెరవేరలేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 కల్లా రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఏప్రిల్ 1వ తేదీ వచ్చేసినా ఆ నిధుల గురించి ఎలాంటి ప్రకటన రాలేదని ఆయన మండిపడ్డారు. ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూశారని, అయితే వారికి ప్రభుత్వం చేదు అనుభవం మిగిల్చిందని హరీష్ రావు విమర్శించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, సంక్రాంతికి అందిస్తామన్నా నిధులు రాలేదని, ఉగాది నాటికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరమన్నారు. కాలండర్లు మారుతున్నా రేవంత్ రెడ్డి మాట మాత్రం మారడం లేదని ఎద్దేవా చేశారు. నాట్ల సీజన్‌లో కేసీఆర్ రైతులకు రైతు బంధు అందించారని, కానీ రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా అందించలేకపోయారని హరీష్ రావు ఆరోపించారు. మోసపూరిత పాలననే విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతులను అన్ని కోణాల్లో దగా చేస్తున్నారని ఆరోపించారు.

రుణమాఫీ వాగ్దానం ఇంకా నెరవేరలేదు. ఇందిరమ్మ భరోసా పథకం కేవలం మాటలకే పరిమితమైంది. హామీలు నెరవేర్చకుండా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే, అసెంబ్లీలో ప్రకటించినట్లుగానే రైతు భరోసా నిధులు అందించే వరకు బీఆర్ఎస్ పార్టీ రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూనే ఉంటు-ంది. ప్రజల్లో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటుందని హరీష్ రావు హెచ్చరించారు.

## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

(మొదటి తరువాయి)

నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు- చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

(మొదటి తరువాయి)

భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు- సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# ఆలయాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ సమ్మి గౌడ్





**-దుర్గమ్మ ఆలయానికి గ్రానైట్ అందజేసిన చిలువేరు సమ్మి గౌడ్**

**-అడిగితే లేదనకుండా సహాయం చేసే సహృదయుడు చిలువేరు సమ్మి గౌడ్ - మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్**


**-మండలంలోని పలు ఆలయాలకు విరాళాలు అందజేసిన మనసున్న వ్యక్తి సమ్మయ్య గౌడ్ - మాజీ వార్డు సభ్యులు బాలు నాయక్**

**కేసముద్రం, ఏప్రిల్ 01, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుడి తండా లో నిర్మిస్తున్న కనకదుర్గమ్మ ఆలయానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గ్రానైట్ అందజేశారు. ఈ సందర్భంగా తండావాసులు శాలువాతో సత్కరించి దుర్గమ్మ ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుతూ మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్ మాట్లాడుతూ మండలంలోని ఎన్నో గ్రామాలకు అడిగితే లేదనకుండా సహృదయంతో గ్రానైట్ లేదా విరాళాలు అందించి ఆయా గ్రామాల గ్రామదేవతల ఆశీస్సులు ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు.అదేవిధంగా మాజీ వార్డు సభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ ఏమీ ఆశించకుండా నిస్వార్థమైన ప్రేమతో నిరుపేదలకు సహాయాన్ని అందించడమే కాకుండా ఎవరు అడిగినా సరే వెంటనే స్పందించి అడిగిన ప్రతివారికి ఆలయాల నిర్మాణాలకు తన వంతు సహాయంగా విరాళాలు అందజేయడంలో ముందుండే వ్యక్తి సమ్మి గౌడ్ అని ఇలాంటి వ్యక్తికి ప్రజలు ప్రజాక్షేత్ర పాలనలో అవకాశం కల్పిస్తే ప్రతి గ్రామం అభివృద్ధి దిశలో ఉంటుందని,వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో బానోత్ బద్రు,బానోతు వెంకన్న (డోజర్), గుగులోత్ బద్రు,భూక్య రవి,బానోత్ మోహన్, బానోత్ సుక్య,తేజావత్ పవన్,బానోత్ రమేష్, బాధావత్ వెంకన్న భానోత్ తులసి రామ్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల మీద ముద్రించాలి

**-రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-**
**(ఆర్బీఐ)ఏర్పడి నేటికి 90 సంవత్సరాలు**

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 01(తరంగాలు):**
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక ప్రముఖ ఆర్థికవేత్త మరియు సామాజిక సంస్కర్త, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా– ఆర్.బి.ఐ స్థాపనలో ముఖ్యమైన పాత్ర పోషించారు. 1923 లో ఆయన రచించిన "ది ప్రాబ్లమ్ ఆఫ్ ది రూపీ: ఇట్స్ ఆరిజిన్ అండ్ ఇట్స్ సొల్యూషన్" అనే పుస్తకంలో బ్రిటిష్ పాలనలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి విశ్లేషించారు. అప్పటి వెండి ఆధారిత రూపాయి వల్ల కలిగే అస్థిరతను ఆయన విమర్శించారు మరియు ఒక కేంద్రీయ బ్యాంకు స్థాపన ద్వారా ఆర్థిక స్థిరత్వం సాధించాలని సూచించారు. 1926లో హిల్టన్ యంగ్ కమిషన్ (రాయల్ కమిషన్ ఆన్ ఇండియన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్) ముందు అంబేద్కర్ తన ఆలోచనలను ప్రదర్శించారు. ఆర్థిక విధానాన్ని నియంత్రించే ఒక కేంద్రీయ బ్యాంకు అవసరమని ఆయన వాదించారు. ఈ కమిషన్ నివేదిక, అంబేద్కర్ యొక్క సూచనల ప్రభావంతో 1934లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టానికి దారితీసింది. దీని ఫలితంగా 1935 ఏప్రిల్ 1న ఆర్బీఐ స్థాపించబడింది. ఈనాటికి




ఏప్రిల్ 1, 2025 న, దానికి సరిగ్గా 90 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఆర్బీఐ ఏర్పాటుకు ముఖ్యపాత్ర పోషించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల మీద ముద్రించాలి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ కేంద్రప్రభుత్వాన్ని ఆర్బీఐని కోరుతున్నారు.



-నల్ల చంద్ర స్వామి మాదిగ,
సామాజిక ఉద్యమ కారులు,
ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు,
యం యస్ పీ జిల్లా అధ్యక్షులు,
యాదాద్రి భువనగిరి జిల్లా

# ఆత్మకూరు(ఎం)పద్మశాలి సంఘం అధ్యక్షులుగా తొర్ర విష్ణు నేత





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 01(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) పద్మశాలి సంఘం సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ప్రముఖ పరిశ్రమకవేత్త పద్మశాలి ముద్దుబిడ్డ తొర్ర విష్ణుని మంగళవారం రోజున ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్, సుల్తాన్ పురుషోత్తం, మాజీ అధ్యక్షులు నోముల యాదగిరి, ఎలగదల శ్రీనివాస్, పారపల్లి బాలకృష్ణ, వంగరి శ్రీను, కొంగరి రమేష్, పెల్లి సత్యం, ఎలగందుల మల్లయ్య, పెంట శంకరయ్య, నల్ల నరసయ్య, సుల్తాన్ కృష్ణమూర్తి, బోడ యాదగిరి, ఎలగందుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి

**-హెచ్సీయూ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దు**

**-సిపిఎం పార్టీ ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం**




**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 01(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలవయొద్దని యునివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు నిర్వహిస్తున్న పోరాటానికి ప్రజాస్వామిక వాదులు మద్దతు ఇచ్చి భావితరాల కోసం 400 ఎకరాలు సెంట్రల్ యూనివర్సిటీ భూమిని రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం మంగళవారం రోజు జరిగే ధర్నాకు వెళ్లకుండా మంగళవారం రోజు ఉదయం ఆత్మకూరు(ఎం)పోలీసులు సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం,సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, కట్టెకోల ప్రభాకర్లను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసి అమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని దీనినీ వ్యతిరేకిస్తూ సోమవారం రోజు రాత్రి ఆందోళనకు దిగిన యూనివర్సిటీ విద్యార్థులు సంఘాల నాయకులుపై లాఠీచార్జ్ చేసి మంగళవారం రోజు ధర్నాకి జిల్లా నుండి వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేయడాన్ని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి వేముల బిక్షం ఖండించారు.

# డాక్టర్ మొరిగాడి వెంకటేష్ గౌడ్ కి సన్మానం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 01(తరంగాలు):**
ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ విశ్వవిద్యాలయం వారు శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ధర్మకర్త మొరిగాడి వెంకటేష్ గౌడ్ కి ఆధ్యాత్మిక, సామాజిక సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ పురస్కారం ఇవ్వడం జరిగింది. మంగళవారం రోజున ఆలేరు పట్టణ పుర ప్రముఖులు మంగ నర్సింహులు ఆధ్వర్యంలో డాక్టర్ మొరిగాడి వెంకటేష్ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుదగాని సత్యరాజయ్య, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ,దుపటి వెంకటేష్, పులిపలుపుల మహేష్ గౌడ్,శికిలం శ్రీనివాస్,జుకంటి ఉప్పలయ్య,కృష్ణ ,బింగి సత్యనారాయణ,కొత్వాల్ లక్ష్మణ్, గొట్టిపాముల భాస్కర్, కళ్లెం జితేందర్,సిలివేరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి బాట









**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 01(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో ఆలేరు నియోజకవర్గానికి సంబంధించిన తెలంగాణ ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా అందించబోతున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ బండ్రు శోభారాణి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు కార్యకర్తలు అభిమానులు ఆలేరు నియోజకవర్గం ఆడబిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు అనర్హులుగా ఉన్న నిబంధనను తొలగించాలి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో యాదవ సంఘం అధ్యక్షులు మరియు బిఆర్ఎస్ మండల నాయకులు దుర్గం యాదమల్లు యాదవ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముగ్గురు పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనర్హులు అనే నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం తొలగించాలని కోరారు. 1995 లో అప్పటి ఉమ్మడి (ఆంధ్రప్రదేశ్ ) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పటి పరిస్థితుల దృష్ట్యా ముగ్గురు పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయరాదని ఉత్తర్వులు జారీ చేశారు. తద్వారా ఎందరో ముగ్గురు పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేనందున ఎందరో ఆశాహులు ప్రజాసేవ చేద్దామని గ్రామ అభివృద్ధికి తోడ్పడదామని కృషి ఉన్న ఏమి చేయలేక నిరాశ చెంది ప్రజాసేవకు దూరమయ్యారు. మరియు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటి పరిస్థితులు అనుసరించి ఆంధ్రప్రదేశ్లో ముగ్గురు పిల్లల నిబంధన తొలగించి ముగ్గురు పిల్లలు ఉన్నవారికి కూడా అవకాశం కల్పించారు అని తెలిపారు. అలాగే మన తెలంగాణ రాష్ట్రంలో అదే ముగ్గురు పిల్లల నిబంధన కొనసాగినట్లయితే మన తెలంగాణలో జనాభా భారీగా తగ్గే ప్రమాదం ఉంది కనుక మన తెలంగాణలో కూడా ముఖ్యమంత్రి ఆలోచించి చట్టం సవరించి ముగ్గురు పిల్లల నిబంధన తీసివేసి ముగ్గురు ఆపై ఎంత మంది పిల్లలు ఉన్న వారికైనా అందరికి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేఅవకాశం కల్పించాలని కోరడం జరిగింది.లేనియెడల గ్రామ గ్రామాన పార్టీల కతీతంగా ఉద్యమం చేపడతాము అని తెలియజేసారు.

## శివాలయానికి ఆర్థిక సాయం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 01, (తరంగాలు ):** మండలంలోని టీబీ తండా గ్రామానికి చెందిన గ్రామ ప్రజల కోరిక మేరకు నూతన శివాలయానికి 40000 వేల రూపాయి విలువ చేసే గ్రానైట్ ఆర్థిక సాయం చేసిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య శివాలయం కొరకు ఆర్థిక సాయం చేసినందుకుగాను టీబీ తండా గ్రామ ప్రజలు స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యకికృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీబీ తండా గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్



**పర్వతగిరి,01ఏప్రిల్,తరంగాలు:** ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మంగళవారం పర్వతగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సాయంత్రం సమయాలలో గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, రాత్రి వేళలో రౌడీషీటర్ పై నిఘా ఉంచాలని సూచించారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు ఏమైనా ఉన్నా తనని నేరుగా గా కలవచ్చని తెలిపారు.

## ల్యాదల్ల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ఏప్రిల్ 01(తరంగాలు):** గణపురం మండల కేంద్రానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ల్యాదళ్ల సమ్మయ్య గౌడ్ తల్లి ల్యాదళ్ల లక్ష్మి ఇటీవల మృతి చెందగా మంగళవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట గణపురం కాంగ్రెస్ మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే





### సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి... ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

**కేసముద్రం, ఏప్రిల్ 01,( తరంగాలు)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను తహసిల్దార్ తల్లూరి దామోదర్, అధ్యక్షతన కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని పథకాన్ని ప్రారంభించడం జరిగింది.మురళీ నాయక్,లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే. రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్క అర్హులైన పేద ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి సాహసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టింది కానీ ఏ ఒక్క పేద ప్రజలు ఒక్క పూట అన్నం తినలేనటువంటి దొడ్డు బియ్యం తెచ్చిందని ఆ దొడ్డు బియ్యాన్ని ప్రజలు ఎవరూ తినలేక బయట పారబోయలేక రీసైక్లింగ్ ఏజెంట్లకు రెండు మూడు రూపాయలకే అమ్ముకున్నారని అవే బియ్యాన్ని మరల ప్రభుత్వం కి చేరేవని దళారులు కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేసిన సంఘటనలు చాలా జరిగాయని అన్నారు. ఇప్పుడు అలాంటి రీసైక్లింగ్ ఆగడాలకు చెక్ పెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టిందని ఎవరు సన్న బియ్యాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేయలేరని అన్నారు. ఈనాడు ప్రతి పేద కుటుంబం సన్నబియ్యం తో ఆకలి తీర్చుకుంటారని ప్రతి బియ్యం గింజను ఎంతో భద్రంగా వినియోగించుకొని ఆకలి తీర్చుకుంటారని అన్నారు. ప్రతి పేద కుటుంబం అర్ధాకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం కు పేద ప్రజల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. అలాగే, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం సహాయం అందేలా అధికారులను కఠినంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తాహసిల్దార్ తల్లూరి దామోదర్, డిప్యూటీ తాహసిల్దార్ ఎర్రయ్య, చెరుకు బాబు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవ్ రెడ్డి, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, సిలివేరి సమ్మయ్య గౌడ్,వేముల శ్రీనివాస్ రెడ్డి, రాములు, అశోక్, రాంబాబు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శీను, మిట్టగడుపుల యాకూబ్, రమేష్, నేరేటి కొమురయ్య, రియాజ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొండేటి కళాధార్, కలందర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామపార్టీ నాయకులు, పార్టీ నాయకులు, లబ్దిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి.

### -హేచ్చీయూ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేయొద్దు.
### -సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 01(తరంగాలు):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వేయొద్దని యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘం నాయకులు నిర్వహిస్తున్న పోరాటానికి ప్రజాస్వామిక వాదులు మద్దత్తు ఇచ్చి భావితరాల కోసం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని రక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం మంగళవారం రోజు జరిగే ధర్నాకు వెళ్లకుండా మంగళవారం రోజు ఉదయం భువనగిరి టౌన్ పోలీసులు సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశంని ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసి అమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని దీన్ని వ్యతిరేకిస్తూ సోమవారం రాత్రి ఆందోళనకు దిగిన యూనివర్సిటీ విద్యార్థుల , విద్యార్థి సంఘాల నాయకులపై లాఠీచార్జి చేసి అమ్మాయిల బట్టలు చింపారని రాత్రి వరకు అమ్మాయిలను సైతం స్టేషన్లలో నిర్బంధించారని, సభ్యసమాజం తలదించుకునేలా కాంగ్రెస్ ప్రజా పాలన ఉన్నదని విమర్శించారు.భూముల రక్షణ కోసం యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటిస్తే రాష్ట్ర వ్యాపితంగా మంగళవారం రోజు ఇలా సిపిఎం , ప్రజా సంఘాల నాయకులను ఇలా అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం రోజు యూనివర్సిటీ ముందు నిర్వహించే ధర్నాకి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎవరు వెళ్లకుండా భువనగిరి టౌన్ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం తీవ్రంగా ఖండించారు.

# 32 కిలోల ఎండు గంజాయి పట్టివేత

### -ఇద్దరు గంజాయి రవాణాదారుల అరెస్ట్
### -16లక్షల పై చిలుకు విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు



**వర్ధన్నపేట ప్రతినిధి,01ఏప్రిల్,తరంగాలు:** అక్రమంగా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను వర్ధన్నపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటలకు ఒక నమ్మదగిన సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసులు వర్ధన్నపేట బస్టాండ్ పక్కనగల భారతీయ స్టేట్ బ్యాంకు ముందు ఇద్దరు గంజాయి రవాణా చేస్తున్న నేరస్తులైన సామ్సంగ్ దళ బెహరా తండ్రి ఇసాక్ దళ బెహరా( 33) కులం:ఆదివాసి, వృత్తి:వ్యవసాయం నివాసం జ్యోతి నగర్,సురడ, గంజాం జిల్లా,ఒడిస్సా రాష్ట్రం,మార్తో రహేతో భర్త గిరిజన్ (40) కులం:ఆదివాసి,వృత్తి :వ్యవసాయం నివాసం జ్యోతి నగర్,సురడ,గంజాం జిల్లా,ఒడిస్సా రాష్ట్రం అను ఇద్దరూ వారికి తెలిసిన గంజాయి వ్యాపారం చేస్తున్న సయోని అనే మహిళ ద్వారా గంజాయి రవాణా చేయుటకు ఒప్పందం చేసుకొని ఆమె ఇచ్చిన గంజాయిని తీసుకొని ఒడిస్సా రాష్ట్రంలోని చత్రపూర్ వద్ద ఈనెల 28 రోజున రాత్రి 8:00 గంటలకు పూరి టు తిరుపతి వెళ్ళు రైలు ఎక్కి ఈనెల 29 రోజున మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ వద్ద ట్రైన్ దిగి మరల 4:00 గంటలకు విజయవాడ నుండి అహ్మదాబాద్ వెళ్ళు నవజీవన్ ఎక్స్ప్రెస్ ఎక్కి సూరత్ వెళ్ళుచుండగా అందాజ రాత్రి 8:00 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకొనగా అచట పోలీసులు బోగీలు చెక్ చేయుచున్నది చూసి నేరస్తులు ఇద్దరి వద్ద గల గంజాయి ఉన్న బ్యాగులను తీసుకొని ట్రైన్ దిగి వెనుక ద్వారం గుండా బయటకు వెళ్లి పక్కనే గల బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రోజు రాత్రి ఉండి తెల్లవారి 30తేదీన ఉదయం10:00 గంటలకు అలా సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ కి వెళ్లగా ఇక్కడ పోలీసులు కనపడక మరల తిరిగి బస్టాండ్ కి వచ్చి ఆరోజు మొత్తం అక్కడే ఉండి తేదీ 31 రోజున ఒక ఆటో ఎక్కి కొంత దూరం వెళ్లి ఎవరూ లేని ప్రదేశంలో ఆటో దిగి రోజు మొత్తం అక్కడే ఉండి తేదీ 1.04.2025 రోజున తిరిగి సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ దారి కొరకు మెయిన్ రోడ్డుకి రాగా వారు దగ్గర్లోనే వర్ధన్నపేట బస్టాండ్ ఉన్నదని చెప్పగా మేము బస్టాండ్ పక్కన గల ఎస్బిఐ బ్యాంకు ముందు బస్సు కోసం, ఎదురుచూస్తుండగా మేము వెళ్లి పట్టుకున్నామని వారి వద్ద 32.750 కేజీల రెండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని విలువ అందాజ 16,37,500 ఉంటుందని ఇద్దరు నేరస్థులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీఐ శ్రీనివాస్ రావు,ఎస్ఐ మెరుగు రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం





**-నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ**
**-నియోజకవర్గంలో త్వరలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభిస్తాం**
**-త్రాగు, సాగునీరు విద్య వైద్యానికి పెద్ద పీట**
**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**-మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**గణపురం, ఏప్రిల్ 01(తరంగాలు):** ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని ఇమ్మడి వెంకటేశ్వర్లు కు చెందిన మూడవ నెంబర్ రేషన్ షాప్ లో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లాంచనంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని ముఖ్యంగా



చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం ప్రభుత్వం ప్రారంభించిందని రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సాగునీరు విద్య వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రైతాంగానికి మేలు చేసే విధంగా సన్న బియ్యం పండించాలని ప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో రైతులు స్పందించి 70 శాతం సన్న దాన్యం పండించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని త్వరలో పనులు కూడా ప్రారంభిస్తామని ఆయన అన్నారు. పేదవాళ్లకు ఇండ్ల స్థలాలు ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు అనాథలకు కూడా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈరోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోతుందని రాబోయే



రోజుల్లో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాములు , డీఎస్ఓ శ్రీనాథ్ తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, భూపాలపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడపాక శంకర్ , మాజీ వైస్ ఎంపీపీ వీడిది నేని అశోక్,మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు, సుంకరి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టడమే రాష్ట్ర బీజేపీ ఎంపీల లక్ష్యం



**-ప్రజాస్వామ్యం పై నమ్మకం లేని బీజేపీకి దేశాన్ని పాలించే నైతిక అర్హత లేదు**
**-జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ సభలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హనుమకొండ ప్రతినిధి,01ఏప్రిల్, తరంగాలు:** తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీకి 8 మంది ఎంపీలు ఉన్నారని వారి వల్ల మన రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని,వారు కేవలం ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని కోడెం కన్వెన్షన్ హాల్ లో ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సన్నాహక సమావేశాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన నాడు బీజేపీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి అమిత్ షా నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ ను అవమానపరిచిండని ఆరోపించారు. ఓటు హక్కు ద్వారా సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ మాకు దేవుడేనని స్పష్టం చేశారు.అంబేద్కర్



పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు ఆపాలన్నారు.జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య%శీ% పై ఏ మాత్రం నమ్మకం లేని బీజేపీకి దేశాన్ని పరిపాలించే నైతిక అర్హత లేదని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మండల,గ్రామ నాయకులు జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ఈ ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,జిల్లా నాయకులు డాక్టర్ పులి అనిల్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,ఐనవోలు, పర్వతగిరి,వర్ధన్నపేట,హసన్ పర్తి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, జాటోత్ శ్రీనివాస్ నాయక్,ఎద్దు సత్యనారాయణ, పోరెడ్డి మహేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బీజేవైఎం నాయకుల అక్రమ అరెస్టుకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన హెచ్చీయూ యూనివర్సిటీలో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న బిజెపి బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. హెచ్చీయూ భూముల పరిరక్షణకై బయలుదేరిన బీజేపి, బీజేవైఎం నాయకులను పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సాయి రెడ్డి చంద్రారెడ్డి, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శబ్నవిస్ నరసింహారావు, బిజెపి నాయకులు బోడ స్వామి, గడ్డం స్వామి, పరకాల రాంబాబు, ఎలిమినేటి రమేష్, బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రంను ప్రారంభించిన ఎంపీడీవో సుమన్



**జఫర్గడ్ ప్రతినిధి ఏప్రిల్ 01, (తరంగాలు):** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా ఎంపీడీఓ సుమన్ చలివేంద్రం ను ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ. వేసవి కాలంలో ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ మేరకు ఎక్కువగా మంచినీటిని త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, కారోబర్ వివేక్ సింగ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యునికి రూ.1లక్ష 16 వేలు ఆర్థిక సహాయం.

**మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**





**కల్వకుర్తి.ఏప్రిల్ 1 తరంగాలు ప్రతినిధి:** కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీలో ఉన్న అప్నా బజార్,ఎంఎస్ సొల్యూషన్ సోమవారం అర్థరాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిన విషయాన్ని పట్టణ ఆర్య వైశ్య సంఘంనాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ కు చెప్పడంతో, వెంటనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు తో కలిసి మంగళవారం సాయంత్రం ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. పూర్తిగా కాలిపోయిన కంప్యూటర్ లను, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలించారు. అనంతరం బాధితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.వారికి మనోధైర్యం కల్పించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 1,16,000 ఒక లక్ష పదహారు వేల రూపాయల చెక్కును అందించారు. జిల్లా,రాష్ట్ర నాయకులు,కుల సంఘాలు స్పందించి బాధితులను ఆదుకోవాలిఅనికోరారు. ఈకార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు కిరణ్ ప్రసాద్, రవి, పూరీ రమేష్, కల్మిచర్లరమేష్, శ్రీధర్, ముత్యాలు, వాసశేఖర్, మనోహర్,బాలకృష్ణ,లింగం,కృష్ణయ్య,శ్రీను.బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్,మధు,మాజీ సర్పంచ్ జంగయ్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ వైస్ ఎంపీపీ అరుణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీవెంకటయ్య,వాహీద్, సాదిక్, భీమయ్య, మేకల శ్రీనివాసులు, గుత్తి వెంకటయ్య,కాజా, సిద్ధగోని నరేష్ గౌడ్, మాడుగుల వంశీ, మహేష్, రాజు నాయక్, గుండియా నాయక్, హనుమంతు, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

**-మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు**



**పాలేరు ఆర్సీ 01 ఎప్రిల్ (తరంగాలు).** పాలేరు నియోజకవర్గంలో ఏదులాపురం మున్సిపాలిటీ: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ.90.50లక్షల విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తలెత్తకుండా వాటి పరిష్కారం కోసం రూ.50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ.15.50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 25లక్షల కేటాయింపు జరిగింది. ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నిధుల విడుదల పై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు .

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



**కల్వకుర్తి.ఏప్రిల్ 1. తరంగాలు ప్రతినిధి :** కల్వకుర్తి పట్టణంలోని డీలర్ షాపుల దగ్గర వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదల సంక్షేమంలో భాగంగా రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించడమే లక్ష్యంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకం, రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ శాశ్వతంగానిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్. పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి. మాజీ కౌన్సిలర్ షానవాస్ ఖాన్. మార్కెట్ డైరెక్టర్ మసూద్. చంద్రకాంత్ రెడ్డి. రేష్మ. శేఖర్. సైదులు యాదవ్. తదితరులు పాల్గొన్నారు

# అధైర్య పడొద్దు పేదలకు నాప్రాణం ఉన్నంత వరకు అండగా ఉంటా

**మృతుల కుటుంబాలకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన చేసిన కర్తల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**



**కడ్తాల్.ఏప్రిల్01.తరంగాలు ప్రతినిధి:** కడ్తాల్ మండలంలోని పల్లెచెలక తండా గ్రామపంచాయతీలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 20,000 ఆర్థిక సాయం అందించింది. మంగళవారం ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పల్లెచెలక తండాలో మృతి చెందిన విస్లావత్ రాజు, విస్లావత్ శ్రీను, విస్లావత్ రాము, మేరావత్ వెంకటయ్య కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున నాలుగు కుటుంబాలకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన ట్రస్ట్ ద్వారాఅందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లోకేష్ నాయక్, లాల్ కోట నరసింహ గౌడ్, హరిచంద్ నాయక్,మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్,మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీను నాయక్,నాయకులు జంగయ్య, బిచ్చ, నవీన్,మధు, భీమ్లాల్, సక్రు, రామకోటి,మోతిలాల్,రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ బ్యాంకుమేనేజర్ నిర్వాహకం.





**-అప్పు కట్టలేదని గొర్రెలు తీసుకెళ్లిన వైనం.**

**-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.**

**పాలేరు ఆర్సీ.01 ఏప్రిల్.(తరంగాలు)** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి డీసీసీబి బ్యాంకు మేనేజర్ ఒక చిరు రుణగ్రహిత మీద ప్రతాపం చూపింది. ఎప్పుడో గతంలో బ్యాంకుల వాళ్లు ఇండ్ల దరవాజుల కిటికీలు పీక్కోని తీసుకెళ్లిన వైనం చూసాం. కాని ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటిమీద పడి గొర్రెలను తీసుకెళ్లిన ఘటన కూసుమంచి మండలంలో చోటు చేసుకుంది. గోరిలపాడు తండాకు చెందిన నిరుద్యోగి బానోత్.లింగా అనే యువకుడు కూసుమంచి డీసీసీబీ బ్యాంకు లో 50,000ముద్ర లోన్ తీసుకొని మైక్రో ఫైనాన్స్ ద్వారా గ్రామం లో వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు ఇస్తూ ఉపాధి పొందుతున్నాడు. గత ఆరు నెలల నుండి ఇంట్లో పెద్దలకు ఆరోగ్య అవసరాల నిమిత్తం దావఖానాలకు ఖర్చులు కాగా గత ఆరు నెలలుగా ఈఎంఐ లు చెల్లించడం లేదు. కాగా సోమవారం కూసుమంచి డీసీసీబీ బ్యాంకు మేనేజర్ తమ సిబ్బంది తో ఇంటి మీదకు వెళ్లి ఇప్పటికి ఇప్పుడే డబ్బులు కడతావా లేదా అంటూ ఎటువంటి సమయం ఇవ్వకుండా దౌర్జన్యంగా మూడు గొర్రెలను తమ సిబ్బందితో కలిసి ఆటోలో వేసుకొని వెళ్లారు. తండాలో పెద్దమనుషులు, పలువురు నాయకులు చెప్పినా వినకుండా ఆటోలో గొర్రెలను తరలించారు. బాధితుడు తనకు కొంత సమయం ఇవ్వండని బ్రతిమాలిడిన వినకుండా గొర్రెలను తరలించడంతో బాధితుడు కొంతమంది పెద్ద మనుషులను తీసుకెళ్లి 10వేల రూపాయిలు కట్టడంతో గుట్టు చప్పుడు కాకుండా విషయం బయటికి పొక్కకుండా గొర్రెలను ఆటో లో బాధితుడు ఇంటికి తరలించారు. వరసగా ఉగాది,రంజాన్ సెలవులు ఉండటం తో విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. బాధితుడు నెత్తి నోరు కొట్టుకున్న సమయం ఇవ్వక పోగా బ్యాంకు సిబ్బంది నిర్వాహకం పై మండల ప్రజలు విస్తుపోతున్నారు. లక్షలకు లక్షలు లోన్లు తీసుకోని ఎగవేత వేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోని బ్యాంకు లు ఇలా చిరు నిరుద్యోగ గిరిజన యువకుడి పై దౌర్జన్యంగా ఇంటి మీదకు వెళ్ళి గొర్రెలను ఎత్తుకవెళ్లడం మండల వ్యాప్తంగా చర్చాంశనీయంగా మారింది. సన్న చిన్న కారు రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. డిసిసిబి బ్యాంక్ అంటేనే హడల్



త్తిపోతున్నారు. నా పరువు తీసిన బ్యాంక్ మేనేజర్ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని లేదా పరువు నష్టం క్రింద దావా వేయడాని కైనా సిద్ధమేనని. ముద్ర లోన్ భాదితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇచ్చేది మోడీ ప్రభుత్వము మాత్రమే

**-ప్రధాన మంత్రి ఫోటో లేని రేషన్ డీలర్ల షాపుల పైన చర్యలు తీసుకోవాలి**

**-గుండా ఉపేందర్ రెడ్డి**

**పాలేరు ఆర్సీ 01 ఎప్రిల్ (తరంగాలు).** భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తెలంగాణా రాష్ట్రం లో నేటి నుంచి ప్రారంభం ఐన పేద ప్రజలకు ఉచిత సన్న బియ్యం మోడీ నేతృత్వంలో ఎన్డీయే కూటమి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా అందిస్తుంది.తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తామే ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నాము అంటూ మాయ మాటలతో లబ్దిదారులను తప్పుదోవ పట్టిస్తున్నారు.వంద శాతం డిజిటిలైజేషన్ ద్వారా, అత్యంత పారదర్శకంగా ఇ పి ఒ ఎస్ యంత్రాల ద్వారా ప్రతి పేద కుటుంబంలో ఒక్కొక్క వ్యక్తికి ఇచ్చే ఉచిత ఆరు కేజీల సన్న బియ్యం లో ప్రధాని మోడి నేతృత్వంలో లో ఉన్న కేంద్ర



ప్రభుత్వము ఐదు కేజీల బియ్యం ఖర్చు భరిస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఆరు కేజీలలో ఒక్క కేజీ ఖర్చు మాత్రమే భరిస్తుంది.ఇంత దానికే వారి హడావుడి చేస్తున్నారు.పేద ప్రజల పైన ఆర్థిక భారం లేకుండా, ప్రతి పేదవాడు కడుపు నిండా అన్నం తినాలనే ఉద్దేశ్యం తో కరోనా కాలం నుండి ప్రవేశ పెట్టిన ఉచిత బియ్యం పథకాన్ని 2024 నుండి మరో ఐదు సంవత్సరాలు పొడిగించి మోడి నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం పేదల ప్రభుత్వం గా గుర్తింపు పొందినది.ప్రతి నెల అంత్యోదయ అన్న యోజన మరియు ప్రాథమిక కుటుంబ లబ్ధిదారుల ఐన ఎనభై కోట్ల మంది ప్రజలకు అందరికీ ఉచిత బియ్యం ను ప్రధాన మంత్రి గరిభ్ కళ్యాణ్ యోజన పేరుతో అందిస్తుంది. కాని ఇక్కడ కొంతమంది రేషన్ డీలర్లు కాంగ్రెస్ పార్టీ కు కార్యకర్తల వ్యవహరిస్తూ ప్రధాన మంత్రి మోడి ఫొటో లేకుండా ఉచిత రేషన్ బియ్యం ను పంపిణీ చేస్తున్నారు.అట్టి రేషన్ డీలర్ల పైన తక్షణ చర్యలు తీసుకోవాలని మరియు అట్టి రేషన్ డీలర్ల లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం



**-సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి**



**పాలేరు ఆర్సీ 01ఎప్రిల్ (తరంగాలు).** పాలరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ / ఏదులాపురం మున్సిపాలిటీ / నేలకొండపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉ ద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సద్దుదేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు.

# చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం సన్నబియ్యం పంపిణీ











**-పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచన**

**-ఇల్లందలో సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు**

**వర్ధన్నపేట ప్రతినిధి,01ఏప్రిల్,తరంగాలు:** గతంలో ఏ ప్రభుత్వాలు పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలన్న ఆలోచన చేయలేదని,నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచన,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ప్రతి పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామని భవిష్యత్తులో ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు అన్నారు.మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పథకాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని,ఉగాది, రంజాన్ పండుగల శుభ సందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు.పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తు అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు తెలిపారు.పేదలు దొడ్డు బియ్యం తినలేరు.పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు,దళారులు సైక్లింగ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం.ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామన్నారు.దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిందని,ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది,రైతుల శ్రమ ఎక్కడికీ పోదు,ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశాం,మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించాం,రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచిన గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారు.రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది,సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తూళ్ల రవి,ఇల్లంద, కొత్తపల్లి,ల్యాబార్తి గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి యాదగిరి,చిదుముల్ల భాస్కర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,నాయకులు మహమ్మద్ చోటే, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,మరుపట్ల సాయి కుమార్, మల్లెపాక సమ్మయ్య, గడ్డం సమ్మయ్య,గుంటి కుమారస్వామి, కొండ ఉపేందర్,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



**షజచెన్నారావుపేట, ఏప్రిల్ 1 (తరంగాలు):** చెన్నారావుపేట మండల కేంద్రం ఖాదర్ పేట గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గూడ మహేందర్ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన కేశపాక నరసయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కూస సుదర్శన్, ఉప్పుల దేవేందర్, పెండ్లి రాజేందర్, నీలుగొండ సూరయ్య, పెంతల రాజు, చాపల మధుకర్, గూడ అంజిరెడ్డి, కూస సాయిబాబు, చెవ్వ మల్లయ్య, గూడ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెరుగు రమేష్

**హన్మకొండ ప్రతినిధి, 01ఏప్రిల్, తరంగాలు:** తెలంగాణ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా హనుమకొండ అడ్వకేట్స్ కాలనీకి చెందిన మెరుగు రమేష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా హైదరాబాద్ నేషనల్ హ్యూమన్ రైట్స్ బషీర్బాగ్ ఆఫీసులో మెరుగు రమేష్ కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ ను హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ కె .అనిల్ కుమార్ అభినందించారు.అనంతరం మెరుగు రమేష్ మాట్లాడుతూ.... నా నియమకానికి సహకరించిన, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, నేషనల్ హ్యూమన్ బీయింగ్ ప్రెసిడెంట్ అంజలి,నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ చైర్మన్ కే .అనిల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

**హ్యూమన్ రైట్స్ అధికారాలు ఉద్దేశం....**

ప్రజాస్వామ్యం మానవ హక్కులను కాపాడటం న్యాయ పరిరక్షణ, ఉదాహరణకు కోర్టుకు వెళ్లిన న్యాయం జరగకపోగా సమస్యకు పరిష్కారం దొరకక ఇబ్బందులకు గురవుతున్న, పేద ప్రజలకు



న్యాయపోరాటం చేసి కోర్టుకు ప్రభుత్వానికి నివేదిక పంపించి న్యాయమైన సలహాలు ఇవ్వడం. పేద ప్రజల పక్షాన హ్యూమన్ రైట్స్ పోరాటం చేస్తుంది.ఈ కమిటీ లో ఎవరు నియమితులవుతారు...

చీఫ్ జస్టిస్ రిటైర్డ్ జడ్జ్ హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు. ఒకరు ఉమెన్ స్త్రీ సాధికారత మహిళల పట్ల సమన్యాయం కోసం. రెండవది మైనార్టీ. ఎస్సీ .ఎస్టీ. బీసీ. చైల్డ్ రైస్. ఎం. జి .ఓ .ఎస్. స్వచ్ఛంద సేవ భావం కలిగిన వ్యక్తులు ఉంటారు.

**-ఈ కమిటీలో 6 గురు అధికారులు ఉంటారు...**

చైర్ పర్సన్ ఫై మినిస్టర్, స్పీకర్ ఆఫ్ లోక్ సభ, డిప్యూటీ స్పీకర్ రాజ్యసభ, లీడర్ ఆఫ్ చైర్ పర్సన్, సెంట్రల్ హోమ్ మినిస్టర్, వీరు అధికారలు కలిగి ఉంటారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సుప్రీంకోర్టు కు మానవ హక్కుల పరిరక్షణ నివేదిక పంపిస్తారు.

# పేదలకు ఉగాది కానుకగా
# సన్నబియ్యం పంపిణీ

**-సన్నబియ్యం పంపిణీ చేసిన తొలి రాష్ట్రంగా నిలవనున్న తెలంగాణ**
**-నిరుపేదల మోములో ఆనందం నింపిన సీఎం రేవంత్ రెడ్డి**
**-సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన వర్దన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**





**పర్వతగిరి,01ఏప్రిల్,తరంగాలు:** తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ కానుకగా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంతోపాటు సోమారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఆయన కల్పించిన అవకాశంతో సన్నబియ్యం పంపిణీ పతకాన్ని తను ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.పేదలకు రోటి, కపుడా, ఔర్ మఖాన్ అనేది ఇందిరాగాంధీ నినాదం,అదే కాంగ్రెస్ పార్టీ విధానమని,ప్రతి పేద కుటుంబం ఆకలి తీర్చేందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు.దేశంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందని అన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన వారు వాటిని తినలేక మధ్య దళారులకు అమ్ముకోవడం వలన మధ్య దళారులు వాటిని మిల్లర్లకు అమ్మడం వలన మిల్లర్లు వాటిని రీసైకిలింగ్ చేసి సన్న బియ్యం రూపేనా మార్కెట్లోకి తీసుకువచ్చి ప్రజలకు అమ్మడం వలన ప్రజలు వాటిని కొనుగోలు చేసి మోసపోతు,నష్టపోతున్నారు అని తద్వారా సోనియా గాంధీ తీసుకువచ్చిన ఆహార భద్రత చట్టం యొక్క ఉద్దేశ్యం నెరవేరడం లేదని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉగాది కానుకగా ప్రజా పంపిణీ చౌక ధరల దుకాణాల ద్వారా మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒక విప్లవవాత్మకమైన మార్పు సన్న బియ్యం పంపిణీ. రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంతో రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదల ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు.రెండు రోజుల కింద ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పేదలకు ఉగాది పండుగ కానుకగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు.అయితే మంగళవారం నుండి రాష్ట్రమంతటా దారిద్ర్య రేఖకు దిగిన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ అవుతుందని తెలిపారు.రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుడటం గొప్ప విశేషమని తెలిపారు.ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి నెల నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.పేదలకు ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో తమ నాయకురాలు సోనియా గాంధీ 2013 లో ఆహారభద్రత చట్టం తీసుకురావడం జరిగిందని,నాటి ఆహారభద్రత చట్టానికి సార్ధకత నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా సోనియా గాంధీ ఆహారభద్రత చట్టం యొక్క ఉద్దేశ్యం నేటితో నెరవేరుతుంది అని తెలిపారు.ఇందిరాగాంధీ నినాదం పేదలకు రోటి,కపుడా ఔర్ మకాన్ అందించాలని సంకల్పించి పేదలకు ఉండడానికి గూడు,తినడానికి కూడు ప్రభుత్వాలే అందించాలని చెప్పిన మాటకు కట్టుబడిన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చాలి,పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాన్ని నిలిపివేయాలి

**-నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అక్రమ అరెస్టులను ఖండించిన విద్యావంతులు, మేదావులు**
**-ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్**




**మిర్యాలగూడ 01ఏప్రిల్,తరంగాలు:** మిర్యాలగూడ పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులను ఈరోజు తెల్లవారుజామున పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. అనంతరం కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400ఎకరాల భూమిని వేలం వెయ్యడానికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గత వారం రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోరాడుతున్న విద్యార్థి లోకం పై పోలీసులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గం అన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశోధక కేంద్రాలుగా ఉండాలి తప్ప ప్రభుత్వ కాండతో నిత్యం ఆందోళనలు పోలీసుల నిర్బంధంతో ఉండడం ఈదేశానికి రాష్ట్రానికి ప్రమాదం అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని చెబుతున్న మేధావుల మాటలు నీటి మురాలుగా మారుతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరియు కాంగ్రెస్ మంతులు గుర్తు పెట్టుకోవాలని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు రేవంత్ రెడ్డి మీ తాటాకు చప్పులకు విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అదరదు బెదరదని కెసిఆర్ లాంటి నియంతని ఎదుర్కొన్నము ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం అంత పెద్ద సమస్య కాదని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు గద్దె దిగడం ఖాయం అని ఇది కాంగ్రెస్ ప్రభుత్వంకు గతంలో అనుభవం కూడా ఉందని అన్నారు. తక్షణమే యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపేయాలని మరియు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను విద్యావంతులు మేధావులు ఖండించాలని అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో గతంలోగా ఈ ముందస్తుఅరెస్ట్ లేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతామంటే ఇదేనా అని అన్నారు. మొన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు నిర్వహించొద్దని సర్కిల్ విడుదల చేయడం మరియు ఇప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయానికి పెట్టడం ముఖ్యమంత్రి మాటకు చేతులకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని అన్నారు. అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వాళ్లు ఎస్ఎఫ్ఐ నాయకులు రఘు, ఆనంద్, రవి, ఒకటోవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ టౌన్ కార్యదర్శి న్యూమన్ బిస్మిల్లా అరెస్టు చేసినారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి




**పాలేరు ఆర్సీ 01ఎప్రిల్(తరంగాలు).** కూసుమంచి మండల కమిటీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు భూములను రక్షించాలని చెప్పి సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమానికి వెళుతున్నటువంటి వారిని ముందస్తు అరెస్టులు చేయడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వం అపజాస్వామ్య పాలన కొనసాగించడమే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఏడవ గ్యారెంటీగా ప్రజా పాలన కొనసాగిస్తామని చెప్పడం జరిగింది. ఇచ్చిన మాటను తప్పి దుర్మార్గంగా ప్రజాస్వామిక పాలన కొనసాగిస్తా ఉంది ప్రజల యొక్క కనీస సమస్యలను చెప్పుకోవడానికి వీలు లేని విధంగా ముందస్తు అరెస్టులు చేస్తూ ఫోన్లు చేసి నాయకులను పిలిపించడం పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం , అనైతిక చర్యగా భావిస్తూ, మంగళవారం కూసుమంచి మండల పోలీస్ స్టేషన్లో కూసుమంచి సిపిఐ యం మండల నాయకులు మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ, జగదీష్ లను అరెస్ట్ చేయడా న్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

## సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలి

**అరెస్ట్ అయిన ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులను విడుదల చేయాలి**



**చెన్నారావుపేట,ఏప్రిల్ 1, (తరంగాలు):** చెన్నారావుపేట మండలం పాపయ్య పేట , గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్నం చేయడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులను అప్పజెప్పడం సరైన పద్ధతి కాదని,భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలను గాడిన పడేసే విధంగా ఉందని తప్పుడు ఆలోచన పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అన్నారు.జెసిబి లతో భూములను మొత్తం చదును చేస్తూ అడ్డు వచ్చిన యూనివర్సిటీ విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.అలాగే మంగళవారం మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు జన్ను రమేష్ , కుక్కల సతీష్ మంగళవారం పోలీసు అధికారులు తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయడం ప్రజా ఉద్యమాలు చేసే నాయకులపై కేసులు పెట్టడం , ప్రశ్నించే గొంతుకులను అణిచివేయడం అరెస్టు అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బదాసి అశోక్ , జనార్దన్ రెడ్డి , బిల్లా భూపాల్ రెడ్డి , యాకయ్య , మొర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట విశ్వబ్రాహ్మణ సంఘు అధ్యక్షుడిగా మూడోసారి ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా రాసమల్ల సతీష్**



**చెన్నారావుపేట, ఏప్రిల్ 1, (తరంగాలు):** చెన్నారావు పేట మండల కేంద్రంలోని చెన్నారావుపేట విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుని ఉగాది పర్వదినాన ఎన్నుకోవడం ఆనవాయితీ గా వస్తుంది.ఈ ఎన్నికలలో మూడోసారి ఏకగ్రీవంగా రాసమల్ల సతీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.అధ్యక్షుడిగా రాసమల్ల సతీష్, ఉపాధ్యక్షుడిగా వజ్జంతి రంజిత్, ప్రధాన కార్యదర్శి మడుప రాజు, సహాయ కార్యదర్శిగా వజ్జంతి రమేష్, లను ఏకగ్రీవంగా ఏనుకున్నారు. ఈ ఎన్నికలు మండల అధ్యక్షుడు సలేంద్ర రుద్రమచారి ఆధ్వర్యంలో జరిగాయి.

## గోదావరిఖని కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనులకు భూమి పూజ

**మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి**



**01ఏప్రిల్,తరంగాలు:గోదావరిఖని న్యూస్**

గోదావరిఖని కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఈరోజు రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో భూమి పూజ నిర్వహించారు. మార్కెట్ అభివృద్ధి పనుల కారణంగా హోల్‌సేల్ వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, తాత్కాలికంగా వారి వ్యాపారాలను జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో కొనసాగించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి , బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్ , హోల్‌సేల్ వ్యాపారస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహంకాళి స్వామి మాట్లాడుతూ, కూరగాయల మార్కెట్ అభివృద్ధి పూర్తయ్యేంత వరకు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్నారని తెలిపారు. హోల్సేల్ వ్యాపారులు ఈ తాత్కాలిక ఏర్పాట్లను స్వాగతిస్తూ, అభివృద్ధి పనులు త్వరగా పూర్తవాలని ఆకాంక్షించారు. అధికారుల పర్యవేక్షణలో మార్కెట్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతాయని వారు అభిప్రాయపడ్డారు.

## సన్న బియ్యం నిరుపేదలకు ఒక వరం....

**-మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నన్నే**
**-బోయిన రమేష్ యాదవ్**



**వరంగల్ జిల్లా:01ఏప్రిల్,తరంగాలు:**

సన్న బియ్యం పేదలకు ఓ వరమని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని మంగళవారం చెన్నారావుపేట గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 430 2004 ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.దొడ్డు బియ్యం నిరుపేదలు తినడం లేదని సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు.రైతులు పండించిన సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ అందిస్తుంది అని తెలిపారు.3 వేల కోట్లు ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.సన్న బియ్యం పక్కదారి పడకుండా చూడాలని అధికారులను కోరారు. వ్యవసాయానికి అవసరమయ్యే పనిముట్లు సబ్సిడీ రూపంలో ప్రభుత్వ అందిస్తున్నట్లు తెలిపారు.అంతేకాకుండా విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.నిరుద్యోగ యువతకు రాజు యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించబోతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రిజర్వేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్,మండల నాయకులు బొంత శ్రీనివాస్,జోరు వీరయ్య,తోట రాము,కుమారస్వామి,యూత్ అధ్యక్షుడు లక్కరాజు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చర్లగూడెం ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా :భూమయ్య.



**సంగారెడ్డి జిల్లా 01ఏప్రిల్,తరంగాలు:**

కంది మండల చర్లగూడెం గ్రామం ముస్లిం సోదరులకు జనహృదయ నేత భూమయ్య రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అంగారంగా వైభవంగా జరుపుకోవాలని కోరారు. ముస్లింలు భక్తిశ్రద్ధలతో చేసే రంజాన్ ఘనంగా నిర్వహించుకునేందుకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ నిరుపేదల ఆత్మగౌరవ పథకం





**-ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుంది**
**-రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
**-కనగల్ మండలం జి.యడవెల్లిలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి**



**నల్గొండ ఆర్సి,ఏప్రిల్ 01, తరంగాలు:**

సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం, జి . యడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అదేవిధంగా గ్రామంలో రూ.4.63 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తండ్రి, కొడుకులు అల్లుడు, బిడ్డ రాష్ట్రాన్ని దోచుకుని ఖజానా ఖాళీ చేశారని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏండ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్ఎల్బిసిని పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని అన్నారు. ఆలస్యమైన టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు. కనగలు మండలంలో రూ. 80 కోట్లతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని, అన్ని గ్రామాలలో డ్రైన్లు, రోడ్లు వేయి స్తున్నామని, ప్రతి గ్రామంలో డ్రైన్లు వేశాకే రోడ్లు వేస్తున్నామని చెప్పారు.జి.యడవల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని,వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని ,ఇందిరమ్మ ఇండ్ల కు పేదలను గుర్తించాలని ఆయన కోరారు. కనగల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందని ,పిల్లల్ని బాగా చదివించాలని ,ఆరోగ్యంగా ఉండాలని, యడవల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 7న బక్కతాయికుంట, నర్సింగ్ బట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకు స్థాపన చేస్తున్నామని ఆయన తెలిపారు.

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ**

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డుదారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, పాఠశాల, హాస్టల్ విద్యార్థులు, అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు. సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు. సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని, బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉపయోగపడతాయని చెప్పారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**

ఐకెపి ఆధ్వర్యంలో జి.యడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా రూ.28 లక్షలతో నిర్మించనున్న మూడు సిసి రోడ్లపనులకు, రూ.3 కోట్ల 45 లక్షల వ్యయంతో నిర్మించనున్న 7 నూతన గ్రామీణ రహదారుల పనులకు, రూ.70 లక్షలతో చేపట్టే రోడ్డు నిర్వహన పనులకు, మరో రూ. 20 లక్షల వ్యయంతో డిఎంఎఫ్టీ కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డిలు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కనగల్ మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. యడవల్లి గ్రామంలో కూడా ఎన్నో అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ,నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,ఇన్చార్జ్ డి ఎస్ ఓ హరీష్ , డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్,, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,, మాజీ జెడ్పిటిసి మందడి రామచంద్రారెడ్డి నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ఆర్టిఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిక్షం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ భారత వెంకటేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, పలువురు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## రేషన్ దుకాణాల్లో నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత

**-కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.**

**కూకట్పల్లి,01ఏప్రిల్,తరంగాలు:**

ఉగాది కానుకగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకంలో భాగంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ మరియు మొగులమ్మ కాలనీలోని ఉన్న ఛౌక ధరల దుకాణాలలో అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్



మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న రేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం అందుతుందని అన్నారు. రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డ్ లోఎంతమంది ఉంటే అంతమందికి ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం తీసుకోవచ్చని తెలియచేసారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, సి హెచ్ భాస్కర్, యాదగిరి, బాలస్వామి, మహేష్, ఫారూఖ్, ఖలీమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్‌లో రెండు గూడ్స్ రైళ్ల ఢీ

## -ముగ్గురు లోకో పైలట్లు మృతి



**రాంచీ, ఏప్రిల్ 2 తరంగాలు**

జార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌లో మంగళవారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు గూడ్సు రైళ్లు ఢీకొన్న ఈ ఘటనలో లోకో పైలెట్లు ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో జరిగింది. ఫరక్కా నుంచి లాల్మాటియాకు వెళ్తున్న గూడ్స్ రైలు బర్హైట్‌లో ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ తర్వాత మంటలు చెలరేగి రెండు ఇంజిన్లకు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో లోకో పైలెట్లు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో ముగ్గురు సిఐఎస్ఎఫ్ జవాన్లు సైతం గాయపడినట్లు సమాచారం. ఇక ఈ విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో వడ గాడ్పులు!

## ఈ రెండు నెలలు అత్యధిక ఉష్ణోగ్రతలు



**న్యూఢిల్లీ ఏప్రిల్ 2 తరంగాలు**

దేశంలో ఈసారి ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాలు మినహా చాలా చోట్ల సాధారణ స్థాయి కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎక్కువ రోజులపాటు- వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ సారి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు- పలు రాష్ట్రాల్లో సాధారణ స్థాయికి మించి 2 నుంచి 4 రోజులపాటు- తీవ్రమైన వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నదని స్పష్టం చేసింది.మంగళవారం నుంచి శు క్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గుతాయని ఐఎండీ తెలిపింది. శనివారం ఉత్తరాంధ్రలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ప్రస్తుత వేసవిలో ఏప్రిల్-జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం ఐఎండీ అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో క్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండీ తెలిపింది. రాబోయే మూడు నెలలపాటు- అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయని తెలిపింది. మామూలుగానే ఏప్రిల్, నెలల్లో వడగాలులు నమోదవుతుంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండి తెలిపింది.ఏపిలో దాదాపు అన్ని జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని ప్రకటించింది. సోమవారం నంద్యాల జిల్లా గోస్పాడులో 40.3, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.2, అనంతపురం జిల్లా నాగసముద్రంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వేడి, ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించనుంది.

# సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

## -కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్ ఏప్రిల్ 2 తరంగాలు**

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

# అత్యాచారం కేసులో మతబోధకుడికి జీవితఖైదు

## -దోషిగా తేల్చి శిక్ష విధించిన మొహాలీ కోర్టు



**చండీగఢ్, ఏప్రిల్ 2 తరంగాలు**

అత్యారం కేసులో పంజాబ్‌కు చెందిన ప్రముఖ మతబోధకుడు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ బాజిందర్ సింగ్‌కు జీవితఖైదు పడింది. అత్యారం తరవాత తప్పించుకున్నాడని అంటున్నారు. చివరు పోలీసులకు చిక్కాడు. 2018లో ఓ యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడినందుకు గానూ ఇటీవల అతడిని మొహాలీ కోర్టు దోషిగా తేల్చింది. తాజాగా శిక్ష ఖరారు చేస్తూ..బాజిందర్ సింగ్‌కు జీవితఖైదు విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో ఐదుగురిని న్యాయస్థానం నిర్దోషులుగా తేల్చింది. అప్పట్లో ఈ కేసు సంచలనం రేపింది. బాజిందర్ సింగ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని జిరాక్‌పుర్‌కు చెందిన ఓ మహిళ 2018లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. విదేశాలకు తీసుకెళ్తానని ఆశపెట్టి అతడు తనను ఇంటికి ఆహ్వానించాడని బాధితురాలు తెలిపింది. అక్కడ తనపై లైంగిక దాడికి పాల్పడి.. ఆ దృశ్యాలను రికార్డ్ చేశాడని ఆరోపించింది. అతడి డిమాండ్లకు అంగీకరించకపోతే ఆ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానని బెదిరించినట్లు తెలిపింది. ఆమె ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఇటీవల దిల్లీ ఎయిర్‌పోర్టులో అతడిని అరెస్టు చేశారు. అనంతరం విచారణ జరిపిన కోర్టు.. అతడిని దోషిగా తేల్చి జీవితఖైదు విధించింది. హరియాణాకు చెందిన బాజిందర్ సింగ్ 2012లో మతబోధకుడిగా మారాడు. జలంధర్, మొహాలిలలో ప్రార్థనా మందిరాలు ఏర్పాటు చేశాడు. అనతికాలంలోనే పాపులర్ అయిన సింగ్‌కు సోషల్ మీడియాలోనూ లక్షలాది ఫాలోవర్లు ఏర్పడ్డారు. అయితే, ఇతడిపై గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమార్తెకు నయం చేస్తానని డబ్బులు తీసుకున్నట్లు దిల్లీకి చెందిన దంపతులు 2022లో కేసు పెట్టారు. 2023లో సింగ్‌పై ఆదాయపు పన్ను సోదాలు కూడా చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కపుర్తలాకు చెందిన మరో యువతి అతడిపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ పోలీసులను ఆశ్రయించింది. దీంతో అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. మొత్తానికి పోలీసులు అరెస్ట్ చేసి, కేసులు రుజువు చేయడంతో జీవితఖైదు పడింది. త

# హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత




**హైదరాబాద్, ఏప్రిల్ 2 తరంగాలు**

కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పాస్టర్ మృతిపై వీడిన అనుమానాలు

## -పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం
## -రాజమండ్రిలో వ్యక్తి అరెస్ట్..రిమాండ్



**రాజమండ్రి, ఏప్రిల్ 2 తరంగాలు**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. రాజమండ్రిలోని లలితా నగర్ ప్రాంత వాసి దేవబత్తుల నాగమల్లేష్ ని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. స్థానిక వీఆర్ఓ ఫిర్యాదు మేరకు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న మల్లేష్‌ని అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి మూడవ పట్టణ పోలీసులు తెలిపారు. కోర్టులో ప్రవేశ పెట్టిన మల్లేష్ కు రిమాండ్ విధించడంతో రాజమండ్రి జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై స్పష్టత వచ్చింది. బెజవాడలో ఉన్న 3 గంటలు ఏం చేశారనే దానిపై మిస్టరీ వీడింది. ఈ నెల 24న ప్రవీణ్ బెజవాడ మీదుగా రాజమండ్రి వెళ్తూ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. దీంతో బెజవాడ నగరంలో ఉన్న 200 సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు ప్రవీణ్.. విజయవాడ నగరంలో ఏం చేశాడనే విషయాన్ని గుర్తించి నివేదికను పోలీస్ కమిషనర్ (సీపీ)కి అందజేశారు పోలీసులు. విజయవాడ నగరంలో పాస్టర్ ప్రవీణ్ ఈ నెల 24న హైదరాబాద్ నుంచి రాజమండ్రి బయల్దేరుతూ గుంటుపల్లి నుంచి భవానీపురం వచ్చే మార్గంలో ఒకసారి బైకుపై నుంచి పడిపోయారు. ఈ సమయంలోనే ఆయన బుల్లెట్ హెడ్ లైట్ కూడా ధ్వంసమైంది.. ఆ తర్వాత భవానీపురంలో పెట్రోల్ బంకులో పెట్రోలు కొట్టుంచుకుని నగరంలో దుర్గగుడి ఫ్లై ఓవర్ మీదుగా బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పై ప్రయాణించి రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్నారు. రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్న తర్వాత అస్వస్థతకు గురైన పాస్టర్ ప్రవీణ్ అక్కడే ఉన్న గ్రీనరీ పార్క్ లో కూర్చున్నారు. 5.15 నుంచి 7.30 వరకు అక్కడే ఉన్న ఆయనను స్థానికంగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు వెళ్లి మంచినీరు అందించారు. పక్కనే ఉన్న టీస్టాల్ కు వెళ్లిన పాస్టర్ ప్రవీణ్ టీ తాగారు. ఇక, పాస్టర్ టీ తాగటానికి ముందు మొహం కడుక్కున్నారని టీస్టాల్ కార్మికుడు నాగార్జున తెలిపారు. ఇదే సమయంలో ప్రవీణ్ బుల్లెట్ హెడ్‌లైట్ ఊడిపోయి ఉండటంతో నాగార్జున తన హోటల్ లో ఉన్న తాడు తీసుకువచ్చి బిగించాడు.

# భూకంపం.. మయన్మార్‌లో 2,719 మంది మృతి

**హైదరాబాద్ ఏప్రిల్ 2 తరంగాలు**

భూకంప విలయానికి మయన్మార్‌లో మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ ఉంది. ఇప్పటి వరకు 2,719 మంది బాడీలు దొరికినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. వారిలో ఐదేళ్లలోపు చిన్నారులు 50 మంది దాకా ఉన్నారని తెలిపాయి. 4,521 మంది గాయపడగా, ఇంకా 441 మంది ఆచూకీ దొరకాల్సి ఉందని పేర్కొన్నాయి. కాగా శిథిలాల కింద మృతదేహాలు వెలికితీయడం ఆలస్యం కావడంతో పలు చోట్ల దుర్వాసన వెలువడుతోంది.

# 10 లక్షల మందితో రజతోత్సవ సభ: కేసీఆర్



**హైదరాబాద్ ఏప్రిల్ 2 తరంగాలు**

ఏప్రిల్ 27న కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవ మహా సభను నిర్వహిస్తామని కేసీఆర్ అన్నారు. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకులతో కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు సంబంధించి వాళ్లతో మాట్లాడారు. 10 లక్షల మంది తరలిరానున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు కేసీఆర్. ఎండాకాలం కావడంతో రజతోత్సవ సభకు హాజరయ్యే వాళ్లకు చిన్నపాటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు అధినేత. అందుకోసం.. 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లు అందుబాటులో ఉంచాలని నాయకులతో కేసీఆర్ చెప్పారు. ఈ సమావేశంలో కేటీఆర్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మధుసుదనా చారి, పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని ఆయన అన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# బిజినెస్

## అమెరికా టారిఫ్‌ల భయం.. భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ భారీ నష్టాలతో ముగిశాయి. అమెరికా టారిఫ్‌లు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,414.92) నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

**పతనానికి కారణాలు..**

ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీకి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చనే అంచనాలతో ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీవల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

# బంగారం @ 94,150

**న్యూఢిల్లీ**

బంగారం ధర భగ్గుమంటోంది. మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై ఏకంగా రూ.2,000 ఎగిసి రూ.94,150కి చేరినట్లు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. దీంతో తొలిసారి రూ.94వేల మార్క్‌ను దాటినట్లయ్యింది. అమెరికా వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో బంగారంపై పెట్టుబడులను సురక్షితంగా భావిస్తోన్న నేపథ్యంలో ఆ లోహం ధరలు అమాంతం పెరుగుతున్నాయి. 2025లో ఇప్పటి వరకు బంగారం ధర దాదాపు 18 శాతం పెరిగింది. జనవరి 1న రూ.79,390గా నమోదయ్యింది. అప్పటి నుంచి



ఇప్పటి వరకు దాదాపు రూ.15,000 ఎగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సు 3,149 డాలర్లకు చేరడంతో దేశీయంగా అదే స్థాయిలో పెరుగుతోంది. మరోవైపు కిలో వెండిపై రూ.500 తగ్గి రూ.1,02,500గా పలికింది.

# మార్చిలో భారీగా పెరిగిన జీఎస్టీ వసూళ్లు..

**-గత ఏడాది మార్చితో పోల్చితే 9.9 శాతం వృద్ధి**

వస్తు, సేవల పన్ను వసూళ్లలో మరోసారి భారీ వృద్ధి నమోదైంది. గత ఏడాది మార్చితో పోలిస్తే ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ వసూళ్లు 9.9 శాతం పెరిగి రూ.1.96 లక్షల కోట్లకు చేరాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో సీజీఎస్టీ వసూళ్లు రూ.38,100 కోట్లు కాగా.. ఎస్‌జీఎస్టీ వసూళ్లు రూ.49,900 కోట్లుగా ఉన్నాయి. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూపంలో రూ.95,900 కోట్లు, సెస్సుల రూపంలో రూ.12,300 కోట్లు వసూలైనట్లు కేంద్రం తెలిపింది. దేశీయ లావాదేవీలు 8.8 శాతం పెరిగి మొత్తం రూ.1.490 లక్షల కోట్లు ఆదాయం




వచ్చింది. దిగుమతి చేసిన వస్తువులపై వచ్చే ఆదాయంలో 13.56 వృద్ధితో రూ.46,919 కోట్లు సమకూరినట్లు కేంద్రం వెల్లడించింది. రిఫండ్స్ రూపంలో రూ.19,615 కోట్లు చెల్లించగా.. నికరంగా రూ.1.76 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదైనట్లు కేంద్రం పేర్కొంది.

## వచ్చే వన్డే వరల్డ్ కప్ ఆడుతా’.. వీడ్కోలు వార్తలకు చెక్ పెట్టిన కోహ్లీ

భారత జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ అభిమానులకు తీపి కబురు చెప్పాడు. తన వీడ్కోలు గురించి ప్రచారమవుతున్న వదంతులను తోసిపుచ్చాడు. టీ20లకు రిటైర్మెంట్ పలికిన తాను వన్డేలకు అందుబాటులో ఉంటానని, వచ్చే వన్డే వరల్డ్ కప్‌లోనూ ఆడతానని చెప్పాడు విరాట్. ఐపీఎల్ 18వ సీజన్‌లో చెలరేగి ఆడుతున్న కోహ్లీ తాజాగా ఒక ఈవెంట్‌కు హాజరయ్యాడు. అక్కడ నిర్వాహకులు, అభిమానులు అతడిని ‘మీ సుదీర్ఘ కెరియర్‌లో తర్వాతి పెద్ద అడుగు ఏంటీ?’ అని అడిగారు. అందుకు.. తర్వాతి బిగ్ స్టెప్ అంటే.. ప్రస్తుతానికి కచ్చితంగా ఫలానా అని చెప్పలేను. కానీ, వచ్చే వరల్డ్ కప్ గెలవాలని ఉంది. అదే బహుశా నా కెరియర్‌లో మరో పెద్ద అడుగు అని బదులిచ్చాడు కోహ్లీ. అతడి సమాధానం విన్న అక్కడివారంతా చప్పట్లు కొడుతూ భారత స్టార్ ప్లేయర్‌కు మద్దతు తెలిపారు. వెస్టిండీస్ గడ్డపై నిరుడు టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో చిరస్మరణీయ





ఇన్నింగ్స్ ఆడిన విరాట్.. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. సఫారీలను ఓడించి ట్రోఫీ గెలుపొందిన తర్వాత భావోద్వేగానికి గురైన అతడు.. పొట్టి ఫార్మాట్ నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించాడు. అతడిని అనుసరిస్తూ కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజాలు టీ20లకు వీడ్కోలు పలికారు. అప్పటి నుంచి వన్డేలు, టెస్టులకు మాత్రమే అందుబాటులో ఉంటున్నారీ సీనియర్ త్రయం. అయితే.. ఈ మధ్యే ఈ ముగ్గురి సెంట్రల్ కాంట్రాక్ట్‌లో మార్పులు తథ్యమనే వార్తలు వినిపించాయి. ప్రస్తుతం ఏ ప్లస్ విభాగంలో ఉన్న విరాట్, రోహిత్, జడ్డూలను ఏ కేటగిరీ ఆటగాళ్లుగా పరిగణించాలని బీసీసీఐ భావిస్తుందనే కథనాలు ప్రసారమయ్యాయి. ఈ నేపథ్యంలో తాను దక్షిణాఫ్రికా, జింబాబ్వే సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఆడాలని భావిస్తున్నట్టు విరాట్ చెప్పడంతో రిటైర్మెంట్ ఇప్పట్లో లేనట్టే అని అభిమానులు మురిసిపోతున్నారు. ప్రస్తుతం 36 ఏళు న్న కోహ్లీ.. ఫిట్‌నెస్ రీత్యా, ఫామ్ రీత్యా.. వరల్డ్ కప్ టోర్నీలో ఆడేందుకు అన్ని విధాలా అర్హుడే. ఇప్పటికే 2011 వన్డే వరల్డ్ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీ, ఈమధ్యే ఛాంపియన్స్ ట్రోఫీ గెలుపొందిన జట్టులో సభ్యుడైన విరాట్ మరొక వరల్డ్ కప్ ఆడి.. ట్రోఫీని ముద్దాడితే చూసి తరించాలని ప్రతి ఒక్కరి కోరిక.

## శ్రేయాస్, నేహాల్ వధేరా విధ్వంసక ఇన్నింగ్స్.. చిత్తుగా ఓడిన లక్నో

ఐపీఎల్ 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ రెండో విజయం సాధించింది. తొలిపోరులో గుజరాత్ టైటన్స్‌కు షాకిచ్చిన పంజాబ్.. లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(69), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(52 నాటౌట్ : 34 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు), ఇంప్యాక్ట్ ప్లేయర్ నేహాల్ వధేరా(43 నాటౌట్ : 25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) ధనాధన్ ఆడారు. వీరిద్దరి మెరుపులతో లక్నోపై 8 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది పంజాబ్. 16.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఏకపక్ష పోరులో లక్నోపై 8 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసి నాలుగు పాయింట్లు ఖాతాలో వేసుకుంది పంజాబ్. ఐపీఎల్ టైటిల్ వేటలో ఉన్న పంజాబ్ కింగ్స్ అదరగొడుతోంది.



వరుసగా రెండో మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ సేన ఘన విజయం సొంతం చేసుకుంది. ఆల్‌రౌండ్ షోతో లక్నో సూపర్ జెయింట్స్‌ను 8 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. 172 పరుగుల ఛేదనలో ఓపెనర్ ప్రియన్ష్ ఆర్య(8) త్వరగానే వెనుదిరిగినా.. ప్రభ్‌సిమ్రాన్ సింగ్(69) మరింత ధాటిగా ఆడాడు. పవర్ ప్లేలో 62-1తో పటిష్ఠ స్థితిలో నిలిచిన పంజాబ్ ఇన్నింగ్స్ మరింత వేగంగా సాగింది. అర్ధ శతకం తర్వాత ప్రభ్‌సిమ్రాన్ మరింత ధాటిగా ఆడాడు. ప్రభ్‌సిమ్రన్ 110 వద్ద ఔటయ్యాక కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు జత కలిసిన ఇంప్యాక్ట్ ప్లేయర్ నేహాల్ వధేరా ఆకాశమే హద్దుగా చెలరేగాడు. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపి లక్ష్యాన్ని మంచుముక్కలా కరిగించాడు. బిష్ణోయ్ వేసిన 14వ ఓవర్లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నేహాల్ వధేరా 6,4, 6 తో 16 రన్స్ పిండుకున్నాడు. అవేశ్ ఖాన్ వేసిన తర్వాతి ఓవర్లో గేర్ మార్చిన శ్రేయాస్ 4, 6 బాదాడు. శార్దూల్ ఠాకూర్‌కు చుక్కలు చూపిస్తూ నేహాల్ వరుసగా రెండుసార్లు బంతిని స్టాండ్స్‌లోకి పంపి జట్టు స్కోర్ 160 దాటించాడు. ఐదో బంతిని బౌండరీకి పంపగా స్కోర్ సమం అయింది. మరుసటి ఓవర్లో అయ్యర్ సిక్సర్‌తో అర్ధ శతకం సాధించి.. జట్టుకు 8 వికెట్ల విజయాన్ని అందించాడు.

# స్పోర్ట్స్

## దీపక్ చాహర్‌పై సీఎస్కే ఫ్యాన్స్ ఫైర్!

ఐపీఎల్ 2025 టోర్నమెంట్ కోసం ముంబై ఇండియన్స్ జట్టులో భాగమైన చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు దీపక్ చాహర్ సోమవారం కీలక వ్యాఖ్యలు చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ ముగింపులో దీపక్ చాహర్ బ్రాడ్‌కాస్టర్‌కు దీపక్ చాహర్ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ ఇంటర్వ్యూలో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య తేడా చెప్పమని అడిగారు. ఆ సమయంలో ఆయన చెప్పిన ఒక విషయం వివాదానికి దారి తీసింది. “చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ఒకే ఒక్క కెప్టెన్ ఉన్నాడు. కానీ ముంబై




ఇండియన్స్ జట్టులో చాలా మంది కెప్టెన్లు ఉన్నారు.” అని దీపక్ చాహర్ బదులిచ్చాడు. దీని అర్థం ఏమిటంటే.. సీఎస్కే జట్టులోని ప్రతిదాన్నీ నియంత్రిస్తాడని.. కానీ ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్ హార్దిక్ పాండ్యా, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, అనుభవజ్ఞులు సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా నాయకత్వం వహిస్తున్నారని దీపక్ చాహర్ చెప్పినట్లుగా అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో దీపక్ చాహర్ ప్రకటన సరైనదేనా అంటూ సీఎస్కే ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు. రుతురాజ్ గైక్వాడ్ ప్రస్తుతం సీఎస్కే జట్టు కెప్టెన్ గా ఉన్నాడు. ధోని అతనికి సహాయం చేసినప్పటికీ రుతురాజ్ గైక్వాడ్ చాలా నిర్ణయాలు తీసుకుంటాడు. కాబట్టి దీపక్ చాహర్ చెప్పిన దాని ప్రకారం.. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీని నిర్వహించడం లేదని అర్థమవుతోంది. ఈ క్రమంలో అభిమానులు దానిని ఎత్తిచూపుతూ దీపక్ చాహర్ ను విమర్శిస్తున్నారు. ఇది మాత్రమే కాకుండా ఐపీఎల్ సిరీస్‌కు సీఎస్కే జట్టు ఎలా సిద్ధమవుతుందనే రహస్యాన్ని కూడా వెల్లడించాడు. దీపక్ చాహర్ మాట్లాడుతూ.. “రెండు జట్లు ఎల్లప్పుడూ ఐపీఎల్ ట్రోఫీ గెలవడం గురించి ఆలోచిస్తూ ఉంటాయి. మొదటి రోజు నుంచే ఐపీఎల్ ట్రోఫీని గెలవాలని అంటూ ఉంటారు. సీఎస్కేతో ఉన్నప్పుడు కోచింగ్ సిబ్బంది ఐపీఎల్ ఫైనల్ లో చివరి ఓవర్ వేస్తున్నట్లుగా ప్రాక్టీస్ చేయమని నాకు చెప్పేవారు. అదే విధంగా బ్యాటర్లకు ఫైనల్ చివరి ఓవర్లో బ్యాటింగ్ చేస్తున్నట్లుగా ప్రాక్టీస్ చేయమని చెబుతారు. ట్రోఫీని గెలవడమే మా లక్ష్యం” అని దీపక్ చాహర్ అన్నారు.

MOVIES TIME

బుధవారం 2 ,ఏప్రిల్ 2025

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# శ్రీలీలకు నిరాశను కలిగించిన రాబిన్‌హుడ్



తెలుగులో వరుస హిట్లతో అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల. బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్ గా దూసుకుపోయింది ఈ ముద్దుగుమ్మ. ధమాకా సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఈ సినిమాలో తన ఎనర్జిటిక్ డ్యాన్సులతో అదరగొట్టింది. కానీ ఆ తర్వాత ఈ అమ్మడు ఖాతాలో అదే స్థాయిలో హిట్టు రావడం లేదు. కొన్నాళ్లుగా ఆమె చేస్తున్న ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతూనే ఉన్నాయి. స్కంద, ఆదికేశవ, ఎక్స్?ట్రార్టినరీ మ్యాన్ ఇలా శ్రీలీల నటించిన అన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను నిరాశపరుస్తున్నాయి. ఆ తర్వాత వచ్చిన గుంటూరు కారం సినిమాతో ఓ హిట్ పడింది. కానీ ఈ సినిమా శ్రీలీలకు అంతగా క్రేజ్ రాలేదు. ఇక గుంటూరు కారం సినిమా తర్వాత చాలా కాలం గ్యాప్ తీసుకున్న శ్రీలీల.. ఇప్పుడు రాబిన్ హుడ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. నితిన్ హీరోగా నటించిన ఈ సినిమా ఇటీవలే థియేటర్లలో రిలీజ్ రాగా.. మిశ్రమ స్పందన వచ్చింది. ఈ సినిమాతో శ్రీలీలకు మరోసారి నిరాశే ఎదురయ్యింది. నిజానికి ఈ మూవీలో ముందుగా రష్మిక చేయాల్సింది. కానీ డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో ఆమె స్థానంలోకి శ్రీలీల వచ్చింది. దీంతో ఇప్పుడు ఈ అమ్మడు ఖాతాలో మరో ఫ్లాపు వచ్చి చేరింది.



# విడుదలైన నాలుగురోజుల్లోనే 200 కోట్లు వసూలు

## ఎంపరాన్-2 రికార్డు

ఒకవైపు వివాదాలను ఎదుర్కోంటునే మరోవైపు బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది మలయాళ చిత్రం ఎల్ 2 ఎంపురాన్ . మలయాళీ సూపర్ స్టార్, నటుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించగా.. మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మంజు వారియర్ , టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఒకవైపు పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతునే మరోవైపు వివాదాల్లో చిక్కుకుంది. గుజరాత్ గోద్రా అల్లర్లకు సంబంధించి ఒక వర్గాన్ని అవమానకరంగా చిత్రీకరించే విధంగా ఈ చిత్రంలో సన్నివేశాలు ఉన్నాయని విమర్శలు వచ్చాయి. దీంతో ఈ వివాదంపై సెన్సార్ బోర్డ్ 17 కట్స్ చెప్పడంతో పాటు మోహన్‌లాల్ కూడా క్షమాపణలు తెలిపాడు. అయితే ఎన్ని వివాదాలు వచ్చిన కలెక్షన్స్‌లో మాత్రం తగ్గట్లేదు ఈ చిత్రం. విడుదలైన కేవలం నాలుగు రోజుల్లోనే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. దీంతో నాలుగు రోజుల్లోనే రూ.200 కోట్ల రాబట్టిన తొలి మలయాళ చిత్రంగా ఎంపురాన్ రికార్డు నమోదు చేసింది. ఇప్పటివరకు ఈ రికార్డు 'మంజుమ్మల్ బాయ్స్' సినిమా పేరిట ఉండగా.. తాజాగా ఈ రికార్డును అధిగమించింది.

# మళ్లీ ప్రభాస్‌తో నట్టించనున్న దిశాపటాని

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు డార్లింగ్. ఇదిలా ఉంటే.. డార్లింగ్ సరసన మరోసారి ఛాన్స్ కొట్టేసింది బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ. ఇప్పటికే ప్రభాస్ తో కలిసి ఓ సినిమాలో నటించి మెప్పించింది దిశా పటానీ. కొన్నాళు ్లగా బాలీవుడ్ ఇండస్ట్రీలో సరైన హిట్టు కోసం ఎదురుచూస్తున్న ఈఅమ్మడుకు.. ఇప్పుడు ప్రభాస్ సరసన వరుస ఆఫర్స్ వస్తున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా దిశా పేరు మారుమోగుతుంది. మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన దిశా పటానీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని హైలెట్ అయ్యింది. ఆ తర్వాత వరుణ్ తేజ్ సరసన లోఫర్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. కానీ ఈ సినిమా ఫ్లాప్ కావడంతో ఆమె బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ అక్కడే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. చాలా కాలం తర్వాత ఇటీవల నాగ్ అశ్విన్ తెరకెక్కించిన కల్కి చిత్రంలో ప్రభాస్ జోడిగా కనిపించింది. ఈ మూవీతో పాన్ ఇండియా లెవల్లో మరోసారి పాపులర్ అయ్యింది. ఇక ఇప్పుడు మరోసారి ప్రభాస్ సరసన కనిపించనుందట. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో డార్లింగ్ నటిస్తున్న సినిమాలో ఇమాన్వీ కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మరో హీరోయిన్ దిశా పటానీ కనిపించనుందని అంటున్నారు.



# అందం, అభినయంతో అదరగొడుతున్న పాయల్‌రాజ్‌పుత్



ఆర్ ఎక్స్ 100 సినిమాతో మంచి పాపులారిటీ సంపాదించుకున్న చిన్నది పాయల్ రాజ్ పుత్. ఈ ముద్దుగుమ్మ తన అందచందాలతో ఎప్పుడూ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతుంటుంది. తాజాగా ఈ బ్యూటీ షార్ట్ డ్రెస్ లో తన గ్లామర్ తో కుర్రకారుకు చెమటలు పట్టిస్తుంది. డెమిన్ క్లాత్ తో తయారు చేసిన ఈ డ్రెస్ లో బు అమ్మడు చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ పాయల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చేసిన సినిమాలు తక్కువే అయినా ఈ బ్యూటీ యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆర్ ఎక్స్ 100 సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. మరీ ముఖ్యంగా ఈ సినిమాలో పాయల్ తన గ్లామర్ తో కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. పాయల్ రాజ్ పుత్ మొదటి సినిమా మంచి గుర్తింపు తెచ్చినప్పటికీ అంతగా అవకాశాలు రాలేదు. ఆర్ ఎక్స్ 100 సినిమా తర్వాత పాయల్ డిస్కో రాజా, వెంకీ మామా, అనగనగా ఓ అతిథి, పకపా. మాయాపేటిక,మంగళ వారం వంటి సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో మంగళవారం మూవీతో మరోసారి ఈ అమ్మడుకు మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాలో పాయల్ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ ఎప్పుడూ తన వరస ఫొటో షూట్ తో నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ నటి, డెమిన్ క్లాత్ తో తయారు చేసిన సింగిల్ పీస్ షాట్ ధరించి తన అందాలతో మత్తెక్కిస్తుంది. డిఫరెంట్ ఫోజులతో ఉన్న ఈ ఫొటోలు నెటిజన్స్ ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com